కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఊరూరా పోస్టర్లు

గ్రామాల్లో వెలసిన బీఆర్ఎస్ పోస్టర్లు

కల్వకుర్తి, ఫిబ్రవరి 9: రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన అంటించిన పోస్టర్లను ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. 420హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ తీరును నిరసిస్తూ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఈ మేరకు.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వాల్‌పోస్టర్లను అంటించారు. ఆరు గ్యారంటీలు ఇచ్చి గద్దెనెక్కి మోసం చేసిందన్నారు. అదేవిధంగా సంవత్సరకాలంలో గురుకుల పాఠశాలలో 54మంది విద్యార్థులను కాంగ్రెస్ హత్య చేసిందని, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన అంటూ దొరికిన కాడికి దోచుకుని దాచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీని తరిమికొట్టి రామరాజ్యం వంటి కేసీఆర్ పాలన తెచ్చుకుందామని పోస్టర్లలో పిలుపునిచ్చారు. పోస్టర్లను గ్రామస్తులు ఆసక్తిగా గమనిస్తూ చదువుతుండటంతో పోస్టర్‌లను తొలగించడానికి కాంగ్రెస్ శ్రేణులకు ధైర్యం చాలని పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తుంది.

చెంచు కుటుంబానికి సరుకుల పంపిణీ

బాధిత కుటుంబానికి సరుకులు అందజేస్తున్న టీఎన్‌జీవో నేతలు

అచ్చంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని చెంచుపెంట గ్రామానికి చెందిన నిమ్మల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారడంతో కుటుంబం రోడ్డున పడింది. ఈ తెలుసుకున్న టీఎన్‌జీవో నేతలు కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం గ్రామానికి చేరుకుని కుటుంబ పరిస్థితిని గమనించి వారికి సరుకులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో టీఎన్‌జీవో అధ్యక్షుడు రాములు, గౌరవ అధ్యక్షుడు కంప శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఆంజనేయులు, సీహెచ్ భాస్కర్, కృష్ణ, బీట్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్య శిబిరం

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 9: కల్వకుర్తి పట్టణంలోని షిర్డీ సాయి సత్యసాయి ప్రశాంతి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపు 435మందికి వైద్యులు పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులను సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యసాయి సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న సేవలను వివరించారు. త్వరలో మరిన్ని సేవలను విస్తరిస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సేవా సమితి కన్వీనర్, వైద్యులు స్వామి, కృష్ణ, చంద్రకాంత్, హిమకుమారి, విజయ్ కుమార్, రమ్యశ్రీ, రాజేష్, మనోజ్‌కుమార్, సుష్మా, నవనీత, శ్రీధర్ ఉన్నారు.

నిబంధనలు బేఖాతరు

సివిల్ సప్లయ్ గోదాం వద్ద నేరుగా లారీలోకి ఎక్కిస్తున్న బియ్యం

బిజినేపల్లి, ఫిబ్రవరి 9: మండలంలోని సివిల్ సప్లయ్ గోదాంలో అధికారులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. నేరుగా ఒకలారీ నుంచి మరో లారీలోకి బియ్యం బస్తాలను మార్చుతున్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు స్టేట్-1 నుంచి వచ్చిన బియ్యం లారీ మండలంలోని సివిల్ సప్లయ్ గోదాంలో బియ్యాన్ని దించిన తర్వాత సరి చూసుకొని మళ్లీ మరోలారీలోకి ఎక్కించాల్సి ఉంటుంది. కానీ అధికారులు నిబంధనలను తుంగలోతొక్కి స్టేజ్ 1నుంచి వచ్చిన లారీని స్టేజ్ 2 గోదాం బయటనే మరో లారీని వెనకభాగంలో పెట్టి బియ్యం బస్తాలను ఉల్టాపల్టా చేస్తున్నారు. దీంతో రేషన్ దుఖాణదారులు, లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఈ తతంగమంతా సివిల్ సప్లయ్ అధికారుల సమక్షంలో కొనసాగుతున్న నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల ప్రకారం సివిల్ సప్లయ్ గోదాం వద్ద బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 9: జిల్లా కేంద్రంలోని ఉప్పల కృష్ణయ్య బట్టల షాపు వద్ద నల్లవెల్లి రోడ్డులో గుర్తు తెలియని అందాజ (55) ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఫొటోని వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని స్థానిక పోలీసులు కోరారు.

Government of Telangana
Panchayat Raj Engineering Department
OFFICE OF THE DISTRICT PANCHAYATHRAJ ENGINEER, PIU.DIVISION, NAGARKURNOOL
Chit Short Tender Notices DB/ATO/08/2024-25, Date:08-02-2025

Sl.No.	Mandal	Name of the work	Name of the grant	Estimated Cost (Rs. in lakhs)	Re marks
1.	Balmoor	C/o Cultural Centre and compound wall to Jamia Masjid at Kondanagula (V)	DMWO	10.00	
2.	Balmoor	C/o Cultural Centre and compound wall to Jamia Masjid at Balmoor (V)	DMWO	10.00	
3.	Balmoor	C/o Cultural Centre and compound wall to Jamia Masjid at Godal (V)	DMWO	8.00	
4.	Balmoor	C/o Masjid and compound wall Jamia Masjid at Jinkunta (V)	DMWO	6.00	
5.	Amrabad	Maintenance of Jamia Masjid and Arabic School at Mannanur (V)	DMWO	10.00	
6.	Amrabad	Maintenance of Jamia Masjid and Arabic School at Amrabad (V)	DMWO	10.00	
7.	Lingal	Maintenance of Jamia Masjid at Lingal (V)	DMWO	10.00	
8.	Uppuunthala	Construction of Peerla Chavidi and Masjid E Yousuf at Uppuunthala (V&M)	DMWO	6.00	
9.	Achampet	C/o Additional bar rooms at Civil Court at Achampet (V&M)	SDF	10.00	SC Reserved
10.	Achampet	C/o Anjaneya Swamy Temple at Siddapur (V)	SDF	10.00	
11.	Padara	C/o Chennakeshava Swamy Temple at Vankeshwaram (V)	SDF	10.00	ST Reserved
12.	Padara	Balance work at Radha Krishna Temple at Padara (V&M) Nagarkurnool Dist	SDF	10.00	

Last date for receipt of application : 13-02-2025 upto 5.00PM
Issue of Tender Shedules : 13-02-2025 upto 5.00PM
The Tenders will be received 14-02-2025 upto 3.00PM
Opening of Tenders : 14-02-2025 upto 3.30PM
Cost of Tender Shedules Rs.1500/- in favour of DPRE PIU.DIVN.NGL
Cost of 1% EMD in favour of DPRE PIU.DIVN. Nagarkurnool
Further details can be obtained for Dist. Panchayath Raj Engineer PIU Division, Nagarkurnool, Nagarkurnool District.

ఆదమరిస్తే.. అంతేసంగతి

- చేతికందె ఎత్తులో విద్యుత్ వైర్లు
- ఆందోళన చెందుతున్న కాలనీవాసులు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు

కర్రలపై వేలాడుతున్న విద్యుత్ తీగలు

తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను చూపుతున్న కాలనీ వాసులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో ప్రజలు ఆదమరిస్తే అంతే సంగతులు.. ఎందుకంటే కర్రలపై వేలాడే విద్యుత్ తీగలు చిన్నపిల్లలు కూడా అందుకోగలిగే ఎత్తులో ఉన్నాయి. గత యేడాది నుంచి కర్రలపై వేలాడే విద్యుత్ తీగలతో కాలనీవాసులు కాలం వెల్లదీస్తున్నారు. క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు, ఇంటి ట్యాక్స్‌లు చెల్లిస్తున్నారు. కానీ అధికారులు ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ప్రత్యామ్నాయ మార్గం చూడటం లేదు. దీంతో కాలనీవాసులు దినదినగండగా గడుపుతున్నారు. కాలనీలో పేదలు నివసించడం మూలంగా కాలనీపై వివక్షత చూపుతున్నారని కొంత మంది విమర్శిస్తున్నారు. ఓట్ల కోసం కాలనీ చుట్టూ తిరిగి ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు యమపాశాలుగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించడం లేదు. ఈ మధ్యకాలంలోనే కాలనీకి చెందిన ఓ వ్యక్తి పొరపాటున తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకడంతో విద్యుత్ ఘాతానికి గురైన సంఘటనలు ఉన్నాయి. ఈ సమస్యను ఎన్నోసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించడం లేదని కాలనీవాసులు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు.

కొల్లాపూర్‌కు రెగ్యులర్ ఏఈ లేకపోవడం ఇన్‌చార్జిగా ఉన్న ఏఈలకు ఫోన్‌చేసిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా విద్యుత్ తీగలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ లైన్ ఇవ్వాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఆందోళన తప్పదు..

కర్రలపై వేలాడే తీగలతో రోజు ప్రాణభయంతో గడుపుతున్నారు. అధికారులు స్పందించి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలి. స్తంభాలు ఉన్న లైన్ అధికారులు పట్టించుకోవడం లేదు. సమస్యను పరిష్కారం చేయకుంటే ఆందోళన తప్పదు.

– కట్టా శ్రీనివాసులు, బీఆర్ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్

రేపు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

లింగాల, ఫిబ్రవరి 9: మండలంలోని రాయవరంలో మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10:గంటలకు బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధితులకు పునరావాసం కల్పించాలి

చారకొండ, ఫిబ్రవరి 9: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ-మర్రిపల్లి వరకు 2కిలో మీటర్ల మేరకు చేపట్టిన బైపాస్ రోడ్డులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద బాధితులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా నేత బాలస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పెద్దకొత్తపల్లి వాసి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 9: మిజోరం సెంట్రల్ యూనివర్సిటీలో సోషియాలజీ విభాగంలో పెద్దకొత్తపల్లి వాసి చంద్రశేఖర్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకమయ్యారు. దీంతో ఆదివారం మండలంలోని ఆయన తల్లిదండ్రులు యాదగిరిరెడ్డి లక్ష్మీతోపాటు బంధువులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి గ్రామస్తులు అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వెళ్లి దేశంలోనే ముఖ్యమైన మిజోరం సెంట్రల్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నిమామకం కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 9: పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పీఆర్టీయూ జెండాను జిల్లా అధ్యక్షుడు కే. ఈశ్వరయ్య ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఉపాధ్యాయుల కోసం సాధించి పెట్టిన జీవోలను , సంఘ అభివృద్ధిని వివరించారు. అనంతరం రిటైర్డు ఉపాధ్యాయులు వి. సత్యనారాయణ, నీలంరెడ్డి, విజయేందర్‌సింగ్‌ను సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల బాధ్యులు అర్జున్‌గౌడ్, సీవీరావు, శ్రీకాంత్, రాంచంద్రయ్య, జగన్మోహన్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, బషీర్, రాజేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిరు దుకాణాలకు అడ్డంగా ఫ్లెక్సీలు

- గిరాకులు లేక లబోదిబోమంటున్న వ్యాపారస్తులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

చిరు దుకాణాలకు అడ్డంగా కట్టిన ఫ్లెక్సీలు

లింగాల,ఫిబ్రవరి 9:పొట్టకూటి కోసం చిరు దుకాణాలు పెట్టుకుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ఫ్లెక్సీలు అడ్డంగా కట్టి పొట్ట కొడుతున్నారని చిరు వ్యాపారస్తులు బలోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటర్లలో చిరు దుకాణాలను ఏర్పాటు చేసుకొని రోజు వారి ఖర్చులు వెళ్లదిసుకుంటు జీవిస్తున్నారు. కానీ ప్రజాప్రతినిధులు మాత్రం అవి వేమి పట్టనట్లుగా ఫ్లెక్సీలు అడ్డంగా కట్టుతున్నారని పలువురు వ్యాపారస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం గిరాకులు లేని షెట్టర్ కిరాయిలు కట్టలేక, ఇల్లు గడవక రోడ్డున పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు అనేక విన్నవించుకున్న పట్టించుకొవడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారుల స్పందించి దుకాణాలకు అడ్డంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కోరుతున్నారుకోరుతున్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న గిరిజన నేత సాయికుమార్

చారకొండ, ఫిబ్రవరి 9: బంజార ఆరాధ్యదైవ్యం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని గిరిజన నేతలు సాయికుమార్, మాజీ సర్పంచ్ ప్రశాంత్‌నాయక్, రవికుమార్, రవినాయక్, సరిరాంనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు వేదికలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని మండల కేంద్రంలోని ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలో గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రూప్‌సింగ్‌నాయక్, జూమ్లానాయక్, హరిలాల్‌నాయక్, బాలునాయక్, హన్మంతునాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు

- పట్టించుకొని అధికారులు

కొల్లాపూర్ ప్రధాన రోడ్డుపై పారుతున్న నీరు

కొల్లాపూర్, ఫిబ్రవరి 9: మండలంలోని కొల్లాపూర్ నుంచి పెబ్బేరు వెళ్లే ప్రధాన రోడ్డు ప్రమాద భరితంగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. దీనికి తోడు పట్టణంలోని మైనార్టీ గురుకులం సమీపంలో మ్యాన్‌హోల్ నుంచి నీళ్లు బయటకు వచ్చి ప్రధాన రోడ్డుపై గత కొద్ది నెలలుగా పారుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనాదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. కొల్లాపూర్‌నుంచి పెబ్బేరు 50కిలోమీటర్లు ఉంటుంది. కానీ కొల్లాపూర్ నుంచి పెబ్బేరు చేరుకునేందుకు దాదాపు రెండు గంటల సమయం పడుతోంది.ఈ ప్రధాన రోడ్డు వెంట స్పీడు బ్రేకులతోపాటు, గుంతల రోడ్డుతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు డ్రైవర్లు పేర్కొంటున్నారు. కొల్లాపూర్, పెబ్బేరు ప్రధాన రోడ్డు వెంట మరమ్మతు చేయాలని ప్రయాణికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోవడం లేదు..

గత కొద్ది నెలల నుంచి కొల్లాపూర్ పట్టణ సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద ప్రధాన రోడ్డుపై నీరుపారుతున్న పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డు గుండా వాహనాలు అదుపు తప్పి గాయాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. – కట్టా శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు కొల్లాపూర్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం..

ప్రధాన రోడ్డుపై మ్యాన్‌హోల్ నుంచి నీళ్లు పారుతున్నాయి. అధికారులను పంపించి చర్యలు తీసుకుంటాం. ప్రధాన రోడ్డు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

– రమాదేవి, ఆర్‌ఆండ్‌బీ, డీఈ

ఆర్డీఎస్‌కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అయిజ, ఫిబ్రవరి 9: మండలంలోని ఉప్పల గ్రామ సమీపంలోని ఆర్డీఎస్ ప్రధానకాల్వలో 45నుంచి 50 ఏండ్ల వయసు కలిగిన గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై శ్రీనివాసరావు కథనం మేరకు.. ఆర్డీఎస్ ప్ర ధానకాల్వలో ఆదివారం గుర్తు తెలియని మగ మృతదే హం కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచా రం అందించారు. దీంతో ఎస్సై ఉప్పల గ్రామ సమీపంలోని ఆర్డీఎస్ కాల్వలోని శవాన్ని బయటకు తీయించారు. అక్కడికే డాక్టర్లను పిలిచించి శవ పంచనామా నిర్వహిం చి, శవం కుళ్లిపోయిన దశలో ఉండటంతో గ్రామస్తుల స హకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపా రు. గుర్తు తెలిసిన వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం

- కోడేరు మండలంలో మారిన ముఖచిత్రం



ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు (ఫైల్)

కోడేరు, ఫిబ్రవరి 9: స్థానిక సంస్థల ఎన్నికలుఎ త్వరలో నిర్వహించడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుండటంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ నెల రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ విషయంపై చర్చ కొనసాగుతుంది. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తి కాగా మండల, జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం పూర్తయి ఎనిమిది నెలలు కావస్తోంది. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వనప్పటికీ త్వరలోనే నిర్వహిస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

తగ్గిన ఎంపీటీసీ గ్రామ పంచాయతీ స్థానాలు..

మండలంలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), అలాగే గ్రామ పంచాయతీ స్థానాలు తగ్గిపోవడంతో మండల ముఖ చిత్రం ఒక్క సారిగా మారిపోయింది. ఇది వరకు కోడేరు మండలంలో ఉన్న ముత్తిరెడ్డిపల్లి, తుర్కదిన్నె, సింగాయిపల్లి, రేకులపల్లి, గెండేవాల్యనాయక్‌తండా, మాచుపల్లి, గ్రామ పంచాయతీలు ఏదుల మండలంలో విలీనం కావడంతో గ్రామ పంచాయతీల సంఖ్య తగ్గిపోయింది. గతంలో కోడేరు మండలంలో 22 గ్రామ పంచాయతీలు 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా నేడు అవి 16గ్రామ పంచాయతీలు 10 ఎంపీటీసీ స్థానాలకు కుదించారు. వీటితోపాటు జనాభా ఓటర్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. గతంలో మండలంలో 43824మంది జనాభా ఉండగా 33859 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం 34380 మంది ఉండగా 29215 మంది ఓటర్లు ఉన్నారు.

ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నం..

ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. బ్యాలెట్ బాక్సులు పత్రాలు సిద్ధం చేశారు. రిటర్నింగ్ అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా విధులు నిర్వంహిచడానికి అర్హత ఉన్న ఉద్యోగుల వివరాలు సిద్ధం చేశారు.

గ్రామ పంచాయతీల వారిగా పోలింగ్ కేంద్రాలు వాటిలో వసతుల కల్పనపై దృష్టి సారించారు. సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక గ్రామాలను ఇప్పటికే గుర్తించి వాటి వివరాలు ఎన్నికల సంఘానికి సమర్పించారు. ఏది ఏమైనా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొన్నది.

దరఖాస్తుల ఆహ్వానం

చారకొండ, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలో కేజీబీవీలో వంట సహాయకురాలి పోస్టుకు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో జాన్సీరాణి ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడోతరగతి ఉతీర్ణులై ఉన్న అభ్యర్థులు అర్హులని అన్నారు. ఈ నెల 13 వరకు ఎమ్మార్సీ భవనం మర్రిపల్లిలో ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలని చెప్పారు. ఆసక్తి గత మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తులను తాసిల్దార్, ఎంపీడీవో, ఎంఈవో త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు వివరించారు.

ఉపాధి హామీపై గ్రామ సభ

గ్రామ సభలో చర్చిస్తున్న సోషల్ ఆడిట్ బృందం

వెల్దండ, పిబ్రవరి 9: మండల పరిధిలోని బొల్లంపల్లి, పోచమ్మగడ్డ తండాలో ఆదివారం ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. చేసిన పనులు, నిధులపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, టీఏలు సత్యనారాయణ, శివలీల, ఉస్సేన్ కార్యదర్శులు ఉన్నారు.

దాడి అమానుషం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 9: హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఇంట్లోకి చొరబడి దాడి చేయడం అమానుషమని జిల్లా బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రావు ఖండించారు. ఎప్పుడూ ఆధ్యాత్మిక ప్రపంచంలో ఉండి, హిందూ సమాజానికై తన జీవితాన్ని వెచ్చించి, లోకా సమస్తా సుఖినోభవంతు అంటూ సమాజానికి మేలు చేసే బ్రాహ్మణులపై దాడులు క్షమించరాని చర్య అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రఘునాథ్‌రావు డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న చిన్న నాటి స్నేహితులు

వెల్దండ, ఫిబ్రవరి 9: మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపూరి గణేశ్ ఇటీవల చారకొండ మండలం జూపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో తన చిన్ననాటి స్నేహితులు మృతుడు గణేశ్ కుటుంబానికి భరోసాగా నిలిచారు. గణేష్ పదో తరగతి స్నేహితులు రూ. 1.57 లక్షలు, ఇంటర్ బ్యాచ్ రూ. 17500 వేలు, పీజీ రూ. 30వేలు, తాండ్రకు చెందిన స్నేహితులు రూ.1.20 లక్షలు గణేశ్ భార్య శివలీలకు ఆదివారం అందజేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉన్నారు.

తాడూరు మండలంలో..

ఆర్థిక సాయం అందజేస్తున్న తోటి మిత్రులు

తాడూరు, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదోతరగతి సంబంధించిన తిరుపతమ్మకు తోటి మిత్రులు రూ. 22వేలు ఆర్థిక సహాయాన్ని బెక్కెరలో ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జి.కృష్ణారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, కే.శ్రీపాల్‌రెడ్డి, రమేష్‌చారి, పి.రాము, సైదులు, ఉన్నారు.

లింగాల మండలంలో..

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

లింగాల, ఫిబ్రవరి 9: మండల కేంద్రానికి చెందిన జరుపుల గోంలి అనే మహిళ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బంజార సేవా సమితి నాయకులు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బంజార సేవా సమితి నాయకులు బాలాజీ, శంకర్‌రాథోడ్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, సీతారాం, రాంజీ